# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 08-07-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-07-08 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-07-09 | 2022-07-10 | 2022-07-11 | 2022-07-12 | 2022-07-13 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 8.0 | 2.0 | 1.0 | 2.0 | 6.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 30.4 | 31.2 | 31.4 | 31.4 | 31.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 22.5 | 22.7 | 23.4 | 23.8 | 24.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 91 | 88 | 84 | 79 | 76 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 65 | 64 | 60 | 58 | 59 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7.0 | 10.0 | 12.0 | 15.0 | 14.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 270 | 234 | 270 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 30-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం రాగి, కొర్ర వంటి చిరు ధాన్యపు పంటలు విత్తే రైతులు కిలో విత్తనానికి 2 గ్రా. కర్బండిజమ్ (లేదా) 3 గ్రా. మాంకోజెబ్ తో కలిపి విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

జూలై మొదటి వారం వర్షాధార వేరుశెనగ విత్తుటకు అనువైన సమయం. రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వర్షాధార వేరుశెనగ విత్తుటకు అనువైన సమయం. • వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ 3 గ్రా./కేజి (లేక) టేబుకోనజోల్ 1 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • వేరుపురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా క్లోరిపైరిఫాస్ 6 మి.లీ. / కే.జి విత్తనానికి చొ.న. కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి • తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు ఉండేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న లేక సజ్జ పంటలు విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు |
| వరి | • బోర్లు, బావులు క్రింద వరి ప్రధాన పొలంలో నాట్లు చేపడుతున్న రైతులు ప్రతి రెండు మీటర్ల ఊడ్పుకు 20 సెం.మి. చొప్పున కాలిబాటలు వదిలి నాట్లు నాటుకోవాలి. • సిఫారసు చేసిన ఎరువులు మూడవ వంతు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు మొత్తాన్ని చివర దమ్ములో వేయాలి. • 30-35 రోజుల వయసు గల నారును కుదురు కు 2-3 మొక్కల చొప్పున పైపై నాట్లు వేయవలెను. • చదరపు మీటరుకు 33 మూలాలు ఉండేలా చూడాలి. • 30-35 రోజుల వయసు గల నారును కుదురు కు 2-3 మొక్కల చొప్పున పైపై నాట్లు వేయవలెను. • చదరపు మీటరుకు 33 మూలాలు ఉండేలా చూడాలి. • వరి నాటిన తరువాత ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. దారులు తేయుతవలన పైరుకు గాలి, వెలుతురు తగిలి చీడ పీడల ఉధృతి తగ్గుతుంది. |
| మైజ్ | ప్రస్తుతం మొక్కజొన్నలో విత్తిన రైతులు బాల్య దశలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఫిర మోన్ ఎరలు ఎకరాకు 10 చొప్పున అమర్చుకొని బుట్టకు 10 పురుగులు కనిపించిన వెంటనే నివారణగా వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున పిచికారి చేసుకొని 15 రోజుల తరువాత థయోడికార్బ్ 2 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిఫైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోటాలో ఎండు మరియు వడలు తెగులు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణగా మంకోజేబ్ 3 గ్రా. /లీ. నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి. |